అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శుక్రవారం 23 జూన్ 2023

దివ్యాంగులను చిన్నచూపు చూడడం దుర్మార్గం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించకుండా వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకుండా దివ్యాంగులను చిన్నచూపు చూడడం దుర్మార్గమని ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట జాతీయ వికలాంగ హక్కుల వేదిక ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే దీక్షలకు ఆయన మద్దతు తెలిపారు. ఈ మేరకు గురువారం శిబిరాన్ని సందర్శించి దివ్యాంగులకు సంఘీభావం ప్రకటించారు. గత 138 రోజులుగా దివ్యాంగులు తమ హక్కులు సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతుంటే అధికారులుగానీ, స్థానిక ఎమ్మెల్యేగానీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇందుకేనా బంగారు తెలంగాణ తెచ్చుకుంది అంటూ ప్రశ్నించారు.

ఐఎన్‌టీయూసీ మండల కమిటీ ఎన్నిక

తాంసి : ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కమిటీలను గురువారం తాంసి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నర్సింగ్‌రావు మండల కమిటీలను ఎన్నుకొన్నారు జిల్లా ఉపాధ్యక్షులుగా పొళ్ల రవి, భీంపూర్ మండల కమిటీ అధ్యక్షులుగా నరేష్, తాంసి మండల అధ్యక్షులుగా హన్మాండ్లు ఎన్నుకుని వారికి ఎన్నిక పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు, రెండు రైతులను మోసం చేయడం జరుగుతుందని అన్నారు. ఐఎన్టీయూసీ రైతులకు బీడీ కార్మికులకు అనేక మందికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేటట్లు వారికి ఉండగా నిలబడి పోరాటం చేయడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు నియోజకవర్గంలో తిరగడమే తప్ప ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నెల అశోక్, పార్టీ కన్వీనర్ సంతోష్, నాయకులు గంగారెడ్డి, లక్ష్మీపతి. చిన రామరెడ్డి ఉన్నారు.

రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి

- జిల్లా పరిషత్ చైర్మన్ కోవ లక్ష్మి
- ముగిసిన దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం తెలంగాణ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్కులో ఏర్పాటుచేసిన అమరవీరుల స్థూపానికి ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్, జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, ఎస్పీ సురేష్ కుమార్, ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్పలతో కలిసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. నాటి ఉద్యమంలో అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేడు స్వరాష్ట్ర ఫలాలు మనం అనుభవిస్తున్నామని అన్నారు. అనంతరం అమరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, రైతుబంధు కమిటీ జిల్లా అధ్యక్షుడు జగ్గగౌడ్ వాంకిడి, దహెగాం, రెబ్బెన జడ్పీటీసీలు అజయ్, రామారావు, సంతోష్, ఏఎంసీ చైర్మన్ మల్లేష్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అమరుల యాదిలో తరించిన జిల్లా

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు అమరవీరులకు నివాళి అర్పించే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళ్లు అర్పించారు.

డీఐఈఓ కార్యాలయంలో

జిల్లా కేంద్రంలోని డీఐఈఓ కార్యాలయంలో అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఐఈఓ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ తెలంగాణ కోసం బలిదానం చేసిన అమరుల త్యాగాలను ఎంత కొనియాడిన తక్కువే అన్నారు. తెలంగాణ చరిత్రలో వారికి శాశ్వతస్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సంతోష్, శ్రీనివాస్, రాందాస్ పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో

గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మీ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. అమరులకు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బూరుగుడా సర్పంచ్ గోపాల్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక రామాలయం చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది అమరవీరులకు పుష్పా గుచ్చాలతో ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయములో అమరవీరల సంస్మరణ తీర్మానపు సమావేశము ఏర్పాటు చేసి అమరుల తలుచుకొని రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మున్సిపల్ కమిషనర్ జి.వెంకట నారాయణ పాల్గొన్నారు.

జన్నారం : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ మాదాడి సరోజన అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో, అమరవీరులకు నివాళులర్పించి రెండు నిమిషాల మౌనం పాటించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూపర్ వినయ్ కుమార్, కోఆప్షన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రియాజుద్దీన్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్, ఎంఈఓ విజయ్ కుమార్ స్థానిక సర్పంచి జక్కు భూమేష్, ఈపీఆర్టీ రమేష్, తపాలాపూర్ సర్పంచ్ నైనాల తిరుపతి, ఎంపీటీసీ కొంతం శంకరయ్య పాల్గొన్నారు.

నస్పూర్ : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులు చేసిన త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల అమరవీరుల స్తూపం వద్ద జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ అమరుల సంస్మరణ సభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన జిల్లాకు చెందిన అమరుల కుటుంబ సభ్యులను సత్కరించి అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


ఆసిఫాబాద్‌లో..


నస్పూర్‌లో..

కెరమెరి : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకల సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరుల సంస్మరణ సభలో ఎంపీపీ పెందూర్ మోతీరాం పాల్గొని అమరవీరులకు ఘన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం, ఎంపీడీఓ సత్యనారాయణగౌడ్, ఎస్సై వెంకటేష్, ఎంపీటీసీలు ఇష్తే కార్ అహ్మద్, సకారం, సర్పంచ్‌లు తొడసం జగన్నాథ్ రావు, నాణేశ్వర్, వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ సానియా పాల్గొన్నారు.

మందమర్రి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరుల సంస్మరణ కార్యక్రమం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళ్లు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.సుమతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వి.శ్యాంసుందర్, సీనియర్ అసిస్టెంట్లు వి.ప్రవీణ్, ఏ.రాణి, జూనియర్ అసిస్టెంట్ జాఫర్ అహ్మద్, బిల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుర్రం మంగ అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. అమరులైన వారిని స్మరించుకుని రెండు నిముషాలు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. అనంతరం అమరుల సంస్మరణ తీర్మానాన్ని ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేల్పుల రవి, పాక్స్ చైర్మన్ ప్రభాకర్ రావు, వైస్ ఎంపీపీ లౌడం రాజకుమార్, ఎంపీడీఓ పి.శశికళ, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ నసీరొద్దీన్, ఎంపీఓ బి.బీరయ్య, ఏపీఓ రజియా పాల్గొన్నారు.

భీమిని : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి, మలి దశ పోరాటాల్లో భాగంగా స్వరాష్ట్ర సిద్ధించాలనే కాంక్షతో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన వారిని స్మరించుకుని వారికి నివాళ్లు అర్పించారు. అమరుల సంస్మరణ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజుల రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నిరంజన్ గుప్తా కార్యక్రమంలో శేఖ్ సఫ్దర్ అలీ, ఎంపీఓ భాస్కర్ రావు పాల్గొన్నారు.

కాసిపేట : మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం తెలంగాణ అమరులకు నివాళ్లర్పించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సోమగూడెం భరత్ కాలనీలో సర్పంచ్ ప్రమీలాగౌడ్, సోమగూడెం(కే)లో సర్పంచ్ సపాట్ శంకర్, దేవాపూర్ లో సర్పంచ్ మడావి తిరుమల అనంతరావు, ముత్యంపల్లిలో సర్పంచ్ ఆడె బాదు, ఉప సర్పంచ్ బోయిని తిరుపతి, దేవాపూర్ ఓసీసీ యూనియన్ కార్యాలయం వద్ద యూనియన్ నాయకులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, అట్టెపల్లి శ్రీనివాస్, గడ్డం పురుషోత్తంల నివాళ్లు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అమరుల సంస్మరణ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, ఎంపీడీఓ ఎంఏ అలీం, ఎంపీటీసీ కొండబత్తుల రాంచందర్, సర్పంచ్ ఆడె బాదు, ఎంపీఓ నాగరాజు పాల్గొన్నారు.


రామకృష్ణాపూర్‌లో..


భీమినిలో..


కెరమెరిలో..

దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణను దగాచేశారు



నవతెలంగాణ-బోథ్

తొమ్మిది సంవత్సరాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రజలను వంచించారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి గోమాస శ్రీనివాస్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిరసన తెలిపారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బీఆర్ఎస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేశారని, ప్రజాధనాన్ని పార్టీ ప్రచారానికి, తమ కార్యకర్తలకు విందు, వినోదాల కోసం వృథా చేస్తున్నారనన్నారు. అనంతరం తహసీల్దార్ అతికొద్దీన్‌కు కార్యాలయంలో వినతిపత్రం అందించి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితులకు మూడు ఎకరాల భూమి, రెండు పడకల ఇండ్ల నిర్మాణం, గిరిజనులకు మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్లు, ఎల్‌కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ పోడు హక్కులు, అనేక హామీలు ఇచ్చి నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేయలేదరని అందుకే దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ సమాజాన్ని దగా చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ పసుల చంటి, బోత్ నియోజకవర్గ నాయకులు నరేష్ జాదవ్,ఆడే గజేందర్,వన్నెల అశోక్, కొమరం కోటేశ్వర్, వసంత్ జాదవ్, నిర్మల్ ప్రముఖ న్యాయవాది మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వహముద్ ఖాన్, ప్రఫుల్ చందర్ రెడ్డి,జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ మల్లెపూల సత్యనారాయణ, బోథ్ మండల అధ్యక్షులు కూరుమే మహేందర్, నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఫెర్టిలైజర్ దుకాణ యజమానులు విత్తనాలను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం హెచ్చరించారు. అధికారులతో కలిసి జిల్లా కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాల ఎంపికలో శ్రద్ధ వహించాలన్నారు. ఇదే సందర్భంలో విత్తన దుకాణ యజమానులు అధిక ధరలకు విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తనాల కొనుగోలులో రైతులు దానికి సంబంధించిన రసీదు తీసుకోవాలన్నారు. రసీదులు ఇవ్వకుండా విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రావూరి శ్రీనివాసరావు, సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణారెడ్డి, స్థానిక వ్యవసాయ అధికారి ఖాదరహుస్సేన్, టెక్నికల్ ఆయాలు శ్రీనివాస్, రామకృష్ణ, కరుణశ్రీ పాల్గొన్నారు.

సంఘం నాయకుల్లా వ్యవహరిస్తున్న ఎస్ఆర్పీ 1గని యజమాన్యం

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి 1 గని యాజమాన్యం గుర్తింపు సంఘం నాయకుల లాగా వ్యవహరిస్తోందని సింగరేని కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు వీరభద్రయ్య, బాజీ సైదా ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ యాజమాన్యం తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘాన్ని గుర్తింపు సంఘంగా చూస్తుందని ఆరోపించారు. గనిలో కార్మికుల సమస్యలపై ఇతర నాయకులు అధికారుల దృష్టికి తీసుకువెళ్తే వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని, కార్మికుల సమస్యలు ఉంటే గుర్తింపు సంఘ నాయకులతోనే చర్చిస్తామని అంటూ ఇతర నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.గని యాజమాన్యం రక్షణ సూత్రాలను పూర్తిగా గాలిలో వదిలేసిందని, సేఫ్టీ డిపార్ట్మెంట్లలో సీనియర్లకు బదులుగా జూనియర్ కార్మికులను వేస్తూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం అన్ని కార్మిక సంఘాలతో కార్మికుల సమస్యలపై చర్చలు చేయాలని లేని పక్షంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

గడపగడపకు బీజేపీ కార్యక్రమం

నవతెలంగాణ-బేల

మహాజన సంపర్క అభియాన్ లో భాగంగా మండలంలోని సాంగిడి గ్రామంలో గురువారం గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ మాట్లాడుతూ 9 ఏళ్ల నరేంద్ర మోదీ పాలనలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి బాటలో నడిచాయని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా రుణ మాఫీ చేయలేదని , నిరుద్యోగులకు భృతి అటకెక్కిందని అన్నారు. రైతులకు కేవలం రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని సబ్సిడీలు ఎత్తివేశారని అన్నారు.బేల మండలంలో అభివృద్ధి కేవలం మండలంలోని గుత్తేదారుల ఇండ్లలో బిఆర్ఎస్ నాయకుల కుటుంబాల్లో మాత్రమే జరిగిందని అన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధి పనులను తమ పార్టీ చేసిందని తమ ప్రభుత్వం వల్లనే ఇదంతా జరిగిందని చెప్పుకుంటూ ఎమ్మెల్యే పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్ భోయర్, జ్యోతిరెడ్డి, ధోని జ్యోతి, విజయ్ భోయర్, బిజెపి మండల అధ్యక్షులు దత్త నిక్కం, మురలీధర్ ఠాక్రె, రాకేష్, మోరేశ్వర్, రాము పోలింగ్ బూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణిలో ఉచిత ప్రమాద బీమా సౌకర్యం

- యూనియన్ బ్యాంక్‌తో సింగరేణి కీలక ఒప్పందం
- సూపర్ సాలరీ అకౌంట్ కార్మికులకు, రిటైర్డ్ కార్మికులకు బీమా వర్తింపు



నవతెలంగాణ-జైపూర్

కార్మికులకు ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో సింగరేణి యాజమాన్యం యూనియన్ బ్యాంకుతో కీలకమైన ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్, పర్సనల్ ఎన్ బలరామ్ ప్రత్యేక చొరవతో ఈ ఒప్పందంలో కార్మికులకు మేలు చేకూరే విదంగా ఒప్పందం చేసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో గురువారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కుదిరన ఒప్పందంలో సింగరేణి వ్యాప్తంగా యూనియన్ బ్యాంకులో ప్రస్తుతం ఖాతాలు కలిగివున్న 11,182 మంది కార్మికుల ఖాతాలను ఎటువంటి అదనపు చెల్లింపులు లేకుండా వెంటనే సూపర్ సాలరీ అకౌంట్లుగా మార్చాలని నిర్ణయించినట్లు తెలిపింది. తద్వార ప్రతి కార్మికునికి ఉచితంగా రూ.55 లక్షల ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయనున్నట్లు వెల్లడించింది. నెలకు కనీసం రూ.25 వేల నుండి రూ.75 వేల స్థూల వేతనం పొందుతున్న ఉద్యోగులకు అంతకు పైబడిన వేతనం గల వారికి ఇది వర్తిస్తుంది. దీనిలో సూపర్ సాలరీ అకౌంట్ ఉన్నందుకు రూ.40 లక్షల ఇన్సూరెన్స్ పథకం, రూ.5 లక్షల బ్యాంకు ఇన్సూరెన్స్‌తో పాటు ఏటీఎం రూపే కార్డు ఇన్సూరెన్స్ ద్వార రూ. 10 లక్షలు మొత్తంగా రూ.55 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కింద చెల్లించనున్నారు. అదేవిధంగా ఉద్యోగి రూ. 315 సాధారణ ప్రమాద ఇన్సూరెన్స్ పథకం కింద వార్షిక ప్రీమియం చెల్లిస్తే ఆ పథకం కింద అదనంగా రూ.30 లక్షల ప్రమాద బీమా సొమ్ము చెల్లించడం జరుగుతుందని తెలిపింది. ఈ క్రమంలో ఇటీవల మృతి చెందిన సింగరేణి కార్మికులకు ఈ రెండు పథకాల కింద గరిష్టంగా రూ.78 లక్షలు చెల్లించినట్లు వెల్లడించింది. ఈ బీమా సౌకర్యంతో పాటు మరో 22 రకాల అదనపు ప్రయోజనాలు కల్పించనున్నట్లు పేర్కొంది. ఈ ఏడాదికి మెడిక్లెయిమ్ ఆసుపత్రి ఖర్చుల కింద రూ.15 వేల చెల్లింపులు, ఉచిత చెక్‌బుక్ సౌకర్యం, బ్యాంకు లాకర్స్ వినియోగంలో 25 నుండి 50 శాతం రాయితీ రూ.25 లక్షలు అంతకన్నా పైబడి తీసుకున్న రుణాలకు పూర్తిగా ప్రాసెసింగ్ ఫీజు మాఫీ, రూ.25 లక్షల కన్నా తక్కువ రుణం తీసుకుంటే ప్రాసెసింగ్ ఫీజులో సగం రాయితీ, గృహ నిర్మాణానికి సింగరేణి కార్మికులు తీసుకునే రుణంపై రాయితీ, వ్యక్తిగత రుణం, వాహణ రుణం, విద్యా రుణాలపైన రాయితీలు ఏటీఎం కార్డు వినియోగంలో రాయితీల వంటి అనేక ప్రయోజనాలు కల్గించే విధంగా ఒప్పందం కుదిరినట్లు సంస్థ వెల్లడించింది. ఈ ఒప్పందం రాయితీ పదవీ విరమణ పొందిన తర్వాత కూడా 70 సంవత్సరాల వయస్సు వరకు అమలు చేయడానికి బ్యాంకు అంగీకరించిందని పేర్కొంది. దీనివల్ల రిటైర్డ్ కార్మికులు కూడా లబ్ధిపొందే అవకాశం ఉంది.

కార్మికుల ప్రయోజనమే ప్రధానం : డైరెక్టర్ బలరాం

సింగరేణి సంస్థ తన కార్మికులకు ఉద్యోగులకు బ్యాంకుల ద్వార ప్రతి నెల దాదాపు రూ. 300 కోట్లు వేతనాలు చెల్లిసోంది. ఏడాదికి రూ. 30 వేల కోట్ల టర్నోవర్‌ను బ్యాంకుల ద్వార నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో బ్యాంకుల ద్వార ఉద్యోగులకు మరిన్ని రాయితీలు కల్పించడం కోసం ప్రత్యేక చొరవ తీసుకొంది. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ఒప్పందం కుదిరింది. ఇప్పుడు యూనియన్ బ్యాంక్‌తో జరిగిన ఒప్పందం కూడా ఎంతో మేలైంది. సింగరేణి ద్వార కోట్లాది రూపాయల లావాదేవీలు నిర్వహిస్తున్న బ్యాంకుల వారు కూడా తమ వద్ద ఖాతాలు గల సింగరేణి కార్మికులకు రాయితీలు కల్పించడానికి అంగీకరించడం శుభ పరిణామం. కార్మికులందరూ ఆరోగ్యంగా ప్రమాదాలకు గురికాకుండా జీవించాలని కోరుకుంటాము అయినా అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు వారి కుటుంబాలను కంపెనీ తరపున ఆదుకోవడంతో పాటు బ్యాంకుల నుండి ఉచిత ప్రమాద బీమా సౌకర్యం వర్తింపజేయడం వల్ల ఆ కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుంది. ఇటీవల శ్రీరాంపూర్‌లో ఒక కార్మికుడు చనిపోతే అతని కుటుంబానికి రూ.74 లక్షలు బ్యాంకు ద్వార ఇన్సూరెన్స్ పథకం కింద చెల్లించారు.

ప్లాస్టిక్ కవర్లు నివారించాలి

నస్పూర్ : ప్లాస్టిక్ కవర్లను నివారించే క్లాత్ బ్యాగులను వాడాలని సింగరేణి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ అన్నారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పీసీ ఆవరణలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆజాదిక అమృత్ మహోత్సవ్‌లో భాగంగా స్వచ్ పఖ్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్ఓ మురళీమోహన్ అతిథిగా పాల్గొని మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పూర్తిగా ప్లాస్టిక్‌ను నివారించాలని తెలిపారు. మన చుట్టూ ఉండే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. భావితరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అజీమోద్దీన్, జమేదార్ కనకయ్య పాల్గొన్నారు.

ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి బండి సంజయ్



నవతెలంగాణ-మంచిర్యాల

రాజకీయ ఇంగిత జ్ఞానం లేని వ్యక్తి బండి సంజయ్ అని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు ధ్వజమెత్తారు. గురువారం పట్టణంలోని ఐబీ విశ్రాంత భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బుధవారం జరిగిన బీజేపీ బహిరంగ సభలో బండి సంజయ్ కి ఒక రాష్ట్ర సీఎం ను ఎలా సంబోధించాలో కూడా తెలియదని ఏద్దేవా చేశారు. ఎంపీగా, పార్టీ అధ్యక్షుడిగా ఉండి కనీస సంస్కారం లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. మేము కూడా ప్రధాని మోడీని తప్పుడు పదజాలంతో విమర్శించలేమా? అని ఎదురు ప్రశ్నించారు. కానీ హద్దులు దాటి కేవలం ప్రచారం కోసం చేసే సంస్కృతి బీఆర్ఎస్‌కు లేదని హితవు పలికారు.తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అబద్దాలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కుల వృత్తులతో పాటు అన్ని వర్గాల వారికి పలు సంక్షేమ పథకాలతో ప్రభుత్వం మేలు చేస్తోందని వివరించారు.మెడికల్ కాలేజ్ ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం పాత్ర శూన్యమని ఏద్దేవా చేశారు. వడ్లు కొనలేని బీజేపీ కేంద్ర ప్రభుత్వం రైతుల గురించి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశాన్ని ప్రైవేట్ పరం చేస్తోందని వివరించారు. దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నాం చేసిన ఘనత బీజేపీ కి దక్కిందని విమర్శించారు.ఈడీ, సీబీఐ లతో దాడులు చేస్తూ అధికారం లోకి రావడం, మతకలహాలను సృష్టించి పబ్బం గడుపుకోవడమే బీజేపీ నైజమని మండిపడ్డారు. సీఎం కేసీఆర్ ను తప్పుడు పదజాలంతో మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని బీజేపీ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, మాజీ డీసీఎంఎస్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, కౌన్సిలర్లు సురేష్ నాయక్, మెట్టు కళ్యాణి రాజు,షబానా సజ్జు,నాయకులు అంకతి గంగాధర్,రాగుల రాజేశం, తిరుపతి పాల్గొన్నారు.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

కొత్తగా పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ సృజన అన్నారు. గురువారం వంజీరి రైతు వేదికలో పలువురు రైతుల నుంచి రైతుబంధు పథకం కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ ఈ నెల 16 వరకు పట్టాపాస్ పుస్తకం పొందిన రైతులు రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేయనివారు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్ తీసుకొచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వంజీరి సర్పంచ్ ముంజం రమేష్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-నేరడిగొండ



మండలంలోని ఆరెపల్లి గ్రామంలో శుక్రవారం నూతన కమ్యూనిటి హాల్ నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాకే పల్లెలు ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయని అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం కూడ ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్, స్థానిక సర్పంచ్ గంగాప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ తిత్రే. నారాయణ సింగ్, వాడూర్ ఎంపీటీసీ పండరి నేరడిగొండ వీడీసీ చైర్మెన్ రవీందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతానికి గురై ఎద్దు మృత్యువాత

నవతెలంగాణ-దిలావర్‌పూర్



విద్యుద్ఘాతానికి గురై ఎద్దు మృత్యువాత సంఘన నర్సాపూర్(జి) మండలంలోని తురాటి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తురాటి గ్రామానికి చెందిన ఆవుల పాపన్న అనే రైతుకు చెందిన ఎద్దు ఊర చెరువు కట్ట పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎద్దు తగలడంతో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ సుమారు రూ. 85 వేలు ఉంటుందని బాధిత రైతు పేర్కొన్నాడు. ప్రభుత్వం బాధితుడికి నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలని అన్నారు.

పార్టీ మార్పు ఆలోచన లేదు

- ఎంపీ సోయం బాపురావు



నవతెలంగాణ-బోథ్

పార్టీ మార్పు ఆలోచన లేదని కొందరు తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఎంపీ సోయం బాపురావు అన్నారు. గురువారం గడపగడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో ఎంపీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు తను బీజేపీ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీకి మారుతున్నానని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. వాటిని నమ్మొద్దని అన్నారు. బీజేపీలోనే కొనసాగుతానని, పార్టీ వీడేది లేదని అన్నారు. అలాగే దేశంలో బీజేపీ పార్టీ 9ఏండ్ల బీజేపీ పార్టీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందని అన్నారు. అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత శిఖరాలకు ఎదిగి ప్రధాని నరేంద్ర మోడీ పాలనను ఆయన ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలందరికీ తెలిసేలా చేయడమే ఈ అభియాన్ ముఖ్యోద్దేశమని అన్నారు. అలాగే పేద ప్రజల ఆరోగ్యం కోసం వారికి ఆరోగ్యపరమైన అవసరాల కోసం మెరుగైన వైద్యం వారికి అందాలని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో ఆరోగ్య బీమా పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు జీవి రమణ, నాయకులు వెంది సోమేశ్వర్, జాదవ్ గోపాల్, సోలంకి శ్రీకాంత్, లవకుష్, గంగాధర్ గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.

వడ్డెర సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని రుయ్యాడి గ్రామంలో కొత్తగా నిర్మించనున్న వడ్డెర సంఘ భవనానికి గురువారం జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి భూమిపూజ చేశారు. తన జెడ్పీ నిధుల నుండి రూ.10లక్షలతో కొత్తగా వడ్డెర సంఘ భవనం నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతారెడ్డి, ఎంపీటీసీలు రమేష్‌రెడ్డి, వెంకన్న యాదవ్, బీఆర్ఎస్ నాయకులు గోక జీవన్‌రెడ్డి, గంగాధర్, నిమ్మల సుదర్శన్‌రెడ్డి, వార్డు మెంబర్లు ఎల్.ప్రవీణ్‌రెడ్డి, ఆది మోహన్, వడ్డెర సంఘం అధ్యక్షుడు బాలాజీ, గోక రామ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్టడి అశోక్, శ్రీనివాస్, వెంకటేష్, దివాకర్, రాకేష్, గంగారెడ్డి, నవీన్ వడ్డెర సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతుబంధుకు దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-బాసర

నూతనంగా పట్టా పాస్‌బుక్‌లు వచ్చిన రైతులు, రైతుబంధుకు దరఖాస్తులు చేసుకోవాలని ఏఈఓ అజయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు తమ పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్, రైతు వేదికలో అందించాలని సూచించారు.

నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని రిమ్మ గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి గురువారం ఎంపీపీ అమృత్‌రావు, సర్పంచ్ అనిల్ కుమార్‌లో కలిసి భూమిపూజ చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం రిమ్మ గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడంతో పాటు, నూతనంగా భవనాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందని, పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీటీడీఏ వైస్ చైర్మెన్ సిడం సీతారాం, జేఈ సతీష్, కన్నపూర్ సర్పంచ్ రఘురాం, గ్రామస్తులు సునీత, జంగు బాయి, సిడం శంకర్, రాము, నాగోరావు పాల్గొన్నారు.

బాలామృతం పంపిణీ



నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

ప్రాజెక్టు పరిధిలోని మస్కాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్ల తల్లులకు సూపర్‌వైజర్ శ్రీలత బాలామృతం పాకెట్లను అందజేశారు. గురువారం అంగన్‌వాడీ కేంద్రం తనిఖీల్లో భాగంగా ఆమె మస్కాపూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం అంగన్‌వాడి కేంద్ర నిర్వహణ ఉండాలని సూచించారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్‌వాడి కేంద్రాలకు పంపించాలని, ప్రభుత్వం నుండి అందజేస్తున్న పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకొని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆమె సూచించారు. ఆమె వెంట అంగన్‌వాడి ఆయా లావణ్యతో పాటు పిల్లల తల్లులు ఉన్నారు.

అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆర్భావం



నవతెలంగాణ-తలమడుగు

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మిరాజేశ్వర్, జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు చంటి, రమేష్‌రెడ్డి, ఎంపీఓ దిలీప్, దేవన్న, వెంకన్న, పోశెట్టి, సంతోష్, మండల సిబ్బంది జమీల్, నగేష్, రాజ్ కుమార్, నర్సింగ్, ఉశన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్ : అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని ఎంపీపీ మోయిద్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో అమరవీరుల స్థూపం, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమరవీరుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ ఆధ్వర్యంలో బంగారు తెలంగాణ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని అన్నారు. బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందిస్తూ ప్రతి ఒక్కరిని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు పుప్పాల గజేందర్, ఏర్వచింతల్ సర్పంచ్ గోపాల్, వైస్ ఎంపీపీ వాల్‌సింగ్‌లతో పాటు ఎంపీడీఓ బాలే మల్లేశం, ఎంపీఓ చంద్రశేఖర్, సూపరింటెండెంట్ నరసింహ స్వామి, సీనియర్ అసిస్టెంట్ మదన్‌మోహన్ గౌడ్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అమర వీరుల స్మారక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ అడ్వాల పద్మరమేష్ జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమర వీరులను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై వారి త్యాగం వృధా కానీవ్వమని ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ అన్నారు. అమరుల యాదిలో రాష్ట్రం ప్రగతి బాటలో నడుస్తోందని అన్నారు. పీచర గ్రామంలో జరిగిన స్మారక దినోత్సవంలో జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమలలో ఎంపీడీఓ శేఖర్, తహసీల్దార్ కవితరెడ్డి, ఎంపీఓ నసీరుద్దీన్, ఉప అటవి క్షేత్రధికారి నజీర్, ఎంపీటీసీలు బూసి రమ ముత్యం, అనిత సురేష్, పలు శాఖల అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది,పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తోంది. అందులో భాగంగానే గురువారం నాడు మండలములోని వివిధ పంచాయతీల్లో అమరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. శంకర్‌గూడ గ్రామానికి చెందిన తెలంగాణ అమరవీరుడు మానే కిరణ్ కుమార్‌కు సర్పంచ్ తుమ్రం లక్ష్మణ్ ఉప సర్పంచ్ చరక్‌సుధీర్ ఆధ్వర్యంలో ప్రో. జయ శంకర్‌తో పాటు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.రెండు నిముషాల పాటు మౌనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ కోసం చేసిన ప్రాణత్యాగాలను స్మరించుకున్నారు. అమరులకు జోహార్.. వీరులకు..జోహార్ అంటూ నినాదాలు చేశారు. స్థానిక ఎంపీడీఓ సమావేశమందిరంలో ఎంపీఓ పుష్పలత, ప్రజాప్రతినిధులు అమరవీరులకు నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమములో పంచాయితీ కార్యదర్శి ప్రమీల అమరుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నార్నూర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురవారం ఎంపీడీఓ కార్యాలయంలో జామడ ఆశ్రమ పాఠశాలలో చివరి రోజు అమరవీరుల సంస్కరణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రాష్ట్రం కోసం అమరులైన వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చౌహాన్ నెహ్రూ పాఠశాల సిబ్బంది సత్కరించారు. అమరవీరులను వారి త్యాగాలను గుర్తు చేశారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, ఎంపీడీఓ రమేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ కార్యాలయ, పాఠశాల, సిబ్బంది పాల్గొన్నారు.

బేల : తెలంగాణ రాష్ట్రం సిద్ధించేందుకు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసినటువంటి అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రావుత్ మనోహర్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో అమరవీరులను స్మరించుకుంటూ వారు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చేసినటువంటి త్యాగాల వల్లనే నేడు స్వరాష్ట్రంలో ఎన్నో ఫలాలను అందుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వనిత ఠాక్రే, బీఆర్ఎస్ నాయకులు గంభీర్ ఠాక్రే, సతీష్ పవర్, కళ్లెం ప్రమోద్‌రెడ్డి, జక్కుల మధుకర్, బండి సుదర్శన్, గోడం సునీల్, సర్పంచ్ వట్టిపెల్లి ఇంద్రశేఖర్, ఎంపీడీఓ మహేందర్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ అమరవీరుల సంస్మారక దినోత్సవాన్ని నిర్వహించారు. ఆదిలాబాద్ ఎంపీపీ గంద్రత్ రమేష్. మావల ఎంపీపీ దర్శనాల సంగీత ఏవన్ తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరేలా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రొఫెసర్ జయశంకర్ అమరవీరుల చిత్రపటాలకు కొవ్వత్తులు వెలిగించి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మావల ఎంపీడీఓ లక్ష్మీకాంత్, అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక పద్మశాలి సంఘ రాష్ట్ర కన్వీనర్ బూర మల్లేశం అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సరస్వతి నిలయంలో పద్మశాలి సంఘం ఎన్నికలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఎదగడానికి పద్మశాలీలు ఐక్యంగా ఉంటూ ముందుకు పోవాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు పద్మశాలీలకు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం బీసీ చేతివృత్తులకు అందిస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయాన్ని పద్మశాలీలకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పద్మశాలి కుల బాంధవులు సభ్యత్వం తీసుకొని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుని ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి రమేష్, కార్యదర్శి మోర ఆశన్న, అనుముల ఉశన్న కార్యదర్శులు గాజుల హనుమాండ్లు,



దాసరి ఆశన్న, ఈరన్న, దంతేల వినోద్, బూర్ల శంకరయ్య, పెంట వెంకన్న, యువజన విభాగం ఉపాధ్యక్షులు మామిడాల దశరథ్, గాజుల జగన్నాథ్, కార్యదర్శులు దాసరి రమేష్, తాళ్ల రవీందర్, సోషల్ మీడియా కార్యదర్శి బండి నర్సింగ్, రాంనగర్ పద్మశాలి సంఘం ప్యారం అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమ నాయకుడు కుచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో గురువారం శ్రీహరి రావు నివాసంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. యువకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారికి శ్రీహరి రావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈటెల శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు ఉంటాయని అన్నారు. ఉద్యమ నాయకుడు శ్రీహరి రావు గెలుపు ఖాయమని తెలిపారు. మండల యువత ఉద్యమ నాయకుని మార్గనిర్దేశనంలో పని చేయడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడవద్దని, అండగా ఉంటామని, తిరిగి పార్టీలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, అట్ల రవీందర్‌రెడ్డి, సమ్మెట రవి, యువత పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని పల్లి(కె) గ్రామానికి చెందిన ఆత్రం అర్జున్ కూతురు ఆత్రం వెంకటమ్మ ఇటీవల మరణించింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మాజీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో తెలంగ్‌రావు, రమేష్, పెందూర్ లక్ష్మణ్‌రావు, పలువురు గిరిజన నాయకులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

దశాబ్ది పేరుతో దగా



నవతెలంగాణ-ఖానాపూర్‌రూరల్

టీపీసీసీ పిలుపులో భాగంగా గురవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళన ముందస్తుగా ర్యాలీగా వెళుతూ ర్యాలీలోనే కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు సన్నద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. రెండు ఫ్లెక్సీలు పోలీసులు అడ్డుకున్నప్పటికీ మూడో ఫ్లెక్సీకి నిప్పంటించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భరత్ చౌహాన్ మాట్లాడారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరితమైన వాగ్దానాలు చేసి, ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం వృధా చేస్తూ నిర్వహించడం ఏమాత్రం సరికాదన్నారు. ఏ ఒక్క హామీని నెరవేర్చని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని దశాబ్ది ఉత్సవాలు చేసేందుకు అర్హత లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాదవ్ సునీల్, నిమ్మల రమేష్, తోట సత్యం, పెందూర్ ప్రభాకర్, సతీష్ రెడ్డి, కడార్ల గంగా నర్సయ్య, స్వప్నిల్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ మొక్కల పంపిణీ

నవతెలంగాణ-దిలావర్‌పూర్

ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని మండల క్లస్టర్ అధికారి ఏ.క్రాంతికుమార్ అన్నారు. గురువారం నర్సాపూర్(జి) మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో అట్ల పోతారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 1.20 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను క్లస్టర్ ఆఫీసర్ సమక్షంలో నాటారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రభుత్వ రాయితీలు ఇవ్వడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వానాకాలం ఆయిల్ పామ్ సాగు చేయాలని అనుకునే ఆసక్తి గల రైతులు వ్యవసాయ శాఖ అధికారులను గాని, ఆయిల్ పామ్ క్లస్టర్ ఆఫీసర్ వద్దగాని ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫోటో ఒకటి అందజేయాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు పోతారెడ్డి, నర్సాపూర్(జి) మండల రైతులు పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నారాయణ విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్రం నగేష్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా అడ్మిషన్స్ తీసుకుంటున్న ప్రయివేట్ విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలని గురువారం ఆర్డీఓ రమేష్ రాథోడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని నారాయణ విద్యాసంస్థ అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకుంటుందని అన్నారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులు విన్నవించిన పట్టించుకోవడం లేదని అన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న విద్యా సంస్థని నిషేధించాలని కోరారు. ఎలాంటి చర్యలు తీసుకోని విద్యాధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట నాయకులు సోజర్ ఉన్నారు.

పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-లక్ష్మణచాంద



పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలకేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మణచాంద గ్రామానికి చెందిన పోతరాజు లింగన్న (57) గత కొన్ని సంవత్సరాల కింద విదేశాలకు వెళ్లి స్వదేశానికి తిరిగి వచ్చాడు. అనంతరం తిరిగి విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నించగా సాధ్యం కాలేదు. ఇదే విషయం మనుసులో ఉంచుకొని, విదేశానికి వెళ్ల లేక పోతున్నానని ఆవేదన చెంది మనస్థాపానికి గురై మంగళవారం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి అక్కడ పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమణించిన కుటుంబ సభ్యులు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నటు ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.

ఉచిత శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్, మైనార్టీల సంక్షేమశాఖ హైదరాబాద్ వారు యూపీఎస్సీ, సివిల్ సర్వీస్ 2024 పరీక్ష కోసం 2023-24 విద్యా సంవత్సరంలో (100) మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.కృష్ణవేణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33శాతం సీట్లు, అన్ని రిజర్వుడ్ కేటగిరీలలో వికలాంగులకు 5శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల సెట్.సీజీజీ.గావ్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన మైనారిటీస్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మహాజన సంపర్క్ అభియాన్ ఇంటింటకి ప్రచారం



నవతెలంగాణ-దిలావర్‌పూర్

మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలోని 278/279/281పోలింగ్ బూత్‌లను బీజేపీ నాయకులు సందర్శించి నరేంద్ర మోడీ నాయకత్వం గురించి, బీజేపీ అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీసరి శైలేశ్వర్, సర్పంచ్ వీరేష్, బీజేపీ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, మండల బీసీ మోర్చా అధ్యక్షులు అనిల్ కుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాకేష్, ముత్యం, బూత్ అధ్యక్షులు సాయిరాం సాయి, రాథోడ్ రవి, లక్ష్మణ్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జెడ్పీ చైర్మెన్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

జెడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేద ప్రజల పెన్నిధి రాథోడ్ జనార్ధన్ అని అన్నారు. ఎల్లప్పుడు చిరునవ్వుతో మండల పాఠశాలల అభివృద్ధికి అనేక నిధులను కేటాయించారని కొనియాడారు. ఇక ముమ్ముందు అనేక ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో జెడ్పీ పాఠశాల చైర్మెన్ కాంబ్లే బాబారావ్, మాజీ ఎంపీటీసీ, సత్యానంద్, జునేద్, అడే ప్రేమ్ పాల్గొన్నారు.

నార్నూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కనక మోతుబాయి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావ్, ఎంపీటీసీ పరమేశ్వర్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి లు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రయివేటు విద్యాసంస్థలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జుమ్మిడి అరుణ్‌కుమార్ ఆరోపించారు. గురువారం మండల విద్యాధికారి భిక్షపతికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంతో పాటు మండలంలోని విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాలతో పాటు యునిఫాంలను విద్యార్థులకు అమ్ముతున్నాయని, దీనిపై ఎంఈఓ విచారణ చేపట్టి సదరు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి నవీన్, ఎస్ కార్తీక్, ఎస్ అజయ్ పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్‌కు సహకారమందించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్(రెడ్యూస్, రీ యూజ్, రీసైకిల్) కేంద్రానికి స్థానికులు సహకారమందించాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు. గురువారం స్థానిక కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ప్రజలు ఉపయోగించి, వారికి అవసరం లేని సమయంలో ఈ కేంద్రానికి అప్పగించాలని, ఆ వస్తువులను కొనుగోలు చేసుకోలేని వారికి వస్తువులను ఉచితంగా అందించడం జరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్యతో పాటు నిర్వాహకులు పాల్గొన్నారు.



ఒలంపిక్ రన్ క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తుంది

- జిల్లా యువజన క్రీడల అధికారి మణెమ్మ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఒలంపిక్ రన్ క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తుందని జిల్లా యువజన క్రీడల అధికారిని మణెమ్మ అన్నారు. జిల్లా కేంద్రంలో ఒలంపిక్ డే రన్ సందర్భంగా జిల్లా కేంద్రాల్లోని బాలికల పాఠశాల నుండి చిల్డ్రన్ పార్క్ వరకు నిర్వహించిన ఒలంపిక్ డే రన్ కు జిల్లా విద్యాధికారి అశోక్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒలంపిక్ డే ద్వారా స్ఫూర్తి పెరుగుతుందన్నారు. రన్‌లో మొత్తం 500కు పైగా మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, నారాయణరెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ సాంబశివరావు, పేట సెక్రెటరీ ఆత్రం కృష్ణమూర్తి, సీఐ రమేష్, పంచాయతీ సెక్రెటరీ వంశీకృష్ణ, ఒలంపిక్ రన్ కమిటీ మెంబర్స్ బండ మీనరెడ్డి, చకిలం మధుసూదన్, సట్ల శంకర్, భాస్కర్, కోట సుధాకర్, కడ్తల రాకేష్, కోచులు విద్యాసాగర్, అరవింద్, రవి, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు , జిల్లాలోని పిఈటి, పీ డిలు, పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలి



నవతెలంగాణ-జన్నారం

విద్యార్థులు శ్రద్ధతో బాగా చదువుకోవాలని, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ సూచించారు. మండల కేంద్రంలోని లిటిల్ హన్స్ పాఠశాలకు చెందిన గూడ శ్రీహిత అనే విద్యార్థిని ఇటీవల నిర్వహించిన నవోదయ పరీక్ష రాసి ఎంపికయ్యారు. దీంతో శ్రీహితను గురువారం జడ్పీటీసీ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని చౌపన్‌గూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్పంచ్ సిడాంఅన్నిగ గురువారం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి కార్డులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రానికి వస్తున్న పిల్లలకు పౌష్టికాహారం మెనూ ప్రకారం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అందరికి పౌష్టికాహారం అందేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పిల్లలు అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆయనతో పాటు కార్యదర్శి సంగీత, వార్డుసభ్యులు ఆత్రం ప్రకాష్ ఉన్నారు.

ఈఎస్ఐ, పీఎఫ్ డబ్బులు జమ చేయాలని వినతి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులకు సంబంధించిన ఈఎస్ఐ, పీఎఫ్ డబ్బులు సంబంధిత ఖాతాలలో జమ చేయాలని కోరుతూ గురువారం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ శంకర్, జి సంజీవ్ మాట్లాడుతూ ఈఎస్ఐ, పీఎఫ్ డబ్బులు జమ చేయాలని ఫిబ్రవరి నెలలో ఆందోళన చేసిన సందర్భంలో మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్‌లు జూన్ వరకు సమయం ఇవ్వాలని అడిగినట్లు తెలిపారు. జూన్ నాలుగో వారం గడుస్తున్నా ఇప్పటి వరకు డబ్బులు జమ చేయలేదని, జులై మొదటి వారంలోగా డబ్బులు జమ చేయని పక్షంలో తాము తిరిగి ఆందోళన బాట పడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ముంజం ఆనంద్‌కుమార్, యూనియన్ నాయకులు మల్లేష్, రమేష్, శంకరమ్మ, శోభ, లక్ష్మి, వెంకటేష్, శంకర్, మధు పాల్గొన్నారు.

పాఠశాలలకు ట్యాబ్‌ల పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు గురువారం జిల్లా విద్యాశాఖాధికారి టి.ప్రణీత ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కనీసం 10మంది విద్యార్థులు గల పాఠశాలకు ఒకటి చొప్పున, 165 కంటే ఎక్కువ విద్యార్థులు గల పాఠశాలకు 2 చొప్పున ట్యాబ్ లను అందించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్ ఇన్ఫోలో ఆ పాఠశాల పేరుతో నమోదై ఉన్న ఉపాధ్యాయులకు వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి అందించారు. జిల్లాలో 436 ప్రాథమిక పాఠశాలలకు 450 ట్యాబ్ లు, 105 ప్రాథమికోన్నత పాఠశాలలకు 115, మొత్తం 541 పాఠశాలలకు 565 ట్యాబ్‌లు ఇవ్వటం జరిగిందని అని తెలియజేశారు. కార్యక్రమంలో ఏడి నర్సింలు, సెక్టోరల్ అధికారి జె.నారాయణ, ఏఎస్పి ఉస్మాన్, సూపరింటెండెంట్ మమత, నిఖిల్, సలీం, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల కోఆర్డినేటర్లు ఉన్నారు.

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల ధనం వృధా

- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ-హాజీపూర్

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతుందని కాంగ్రెస్ మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ, పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడాన్ని నిరసిస్తూ గురువారం మంచిర్యాల లోని లక్ష్మి థియేటర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు పీసీసీ సభ్యులు కొండ చంద్రశేఖర్ మాట్లాడుతూ దశాబ్ది అంటే దేశంలో ఎక్కడైనా పది సంవత్సరాలు అయితేనే దశాబ్ది కాలం అంటారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల కాలం మాత్రమే అయిందని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రోజు అధికారిక లాంచనాలతో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడానికి గల కారణం రానున్న ఆరు నెలల్లో ఎన్నికలు ఉన్నాయని, దశాబ్ది ఉత్సవాల పేరుతో ఎన్నికల ప్రచారం చేసుకుని రూ.వందల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కౌన్సిలర్ రామగిరి భానేశ్, బీసీ సెల్ అధ్యక్షుడు వడ్డె రాజమౌళి, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పెంట రజిత, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేర్ పవన్, డీసీసీ సభ్యుడు ఆది సంజీవ్, సీనియర్ నాయకులు దాసరి లచ్చన్న, గట్టు స్వామి, ప్రకాష్, మోహన్ రెడ్డి, శ్రీరాముల తిరుపతి, తోట సంతోష్, శ్రావణ్, కుమార్, వొన్నోజుల శ్రీనివాస్, అజయ్, షకీల్, కరుణాకర్ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను ప్రభుత్వం దగ చేస్తుందని కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు





మేరకు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక వద్ద దశాబ్ది దగా కార్యక్రమం పేరుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చకపోగా దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తోందన్నారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు రాసలీలల్లో మునిగితేలుతున్నారని దీనికి నిదర్శనమే ఎమ్మెల్యేలు దుర్గం చిన్నయ్య, రాజయ్యల మీద వస్తున్న కథనాలు అన్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం చీమకుట్టినట్లు కూడా వ్యవహరించడం లేదన్నారు. విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన కేజీ టు పీజీ ఉచిత విద్య బుట్ట దాఖలు అయిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ రాక ప్రైవేటు కళాశాలలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఆ మొత్తాన్ని చెల్లించడం లేదన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి కనుచూపుమేరలో కూడా లేకుండా పోయాయని అన్నారు. జిల్లా కేంద్రంలో రూ.10 కోట్ల విలువ చేసే స్థలాన్ని అతి తక్కువ ధరకు బీఆర్ఎస్ పార్టీకి రాయించుకుని భవనం నిర్మించిందని తమ పార్టీ అధికారంలోకి రాగానే దాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. జడ్పీ చైర్ పర్సన్ ఎమ్మెల్యేలు బినామీ పేర్లతో రూ.కోట్లు సంపాదించారని ఆరోపించారు. అడ ప్రాజెక్టు తమ హయాంలో నిర్మించి రైతులకు సాగునీరు అందించామని ప్రస్తుతం దానికి కనీసం మరమ్మతులు నోచుకోక కొట్టుకుపోయే పరిస్థితి తలెత్తిందన్నారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మర్సుకోల సరస్వతి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఆసిఫ్ అలీ, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు మసాడే చరణ్, చునార్కర్ వసంత్, కళావతి, బాలు నాయకులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే మారుమూల గ్రామాలాభివృద్ధి

- కేంద్ర మత్స్య, పశుసంవర్థక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి పురుషోత్తం రూపాల



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కేంద్రం విడుదల చేసిన నిధులతోనే దేశంలోని మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కేంద్ర మత్స్య, పశుసంవర్థక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన కాగజ్‌నగర్ పట్టణంతో పాటు మండలంలో పర్యటించారు. స్థానిక వినయ్‌గార్డెన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మరుగుదొడ్ల నిర్మాణం నుండి జాతీయ రహదారుల నిర్మాణం వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీలకు రాష్ట్రం కంటే కేంద్రమే అధికంగా నిధులు విడుదల చేస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పాలన పారదర్శకంగా కొనసాగుతోందని అన్నారు. అనంతరం పట్టణ మేధావులు, నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ పాలన పూర్తయ్యి తొమ్మిదేళ్లు గడిచిన సందర్భంగా మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. తొమ్మిదేళ్ల కాలంలో కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలు, ప్రజలకు లబ్ధి పొందిన తీరుపై



మేధావులకు వివరిస్తూ తద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. దీనికి ముందు పలు సంఘాల నాయకులు, మేధావులు మోడీ పాలనపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ప్రభారి అల్జాపురం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె.శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ హరీష్‌బాబు, కొంగ సత్యనారాయణ, మాజీ మంత్రి అమర్‌సింగ్ తిలావత్, నాయకులు దోని శ్రీశైలం, అయ్యన్నగారి భూమయ్య, అజ్మీరా ఆత్మారాంనాయక్, కిరణ్, మయూర్ పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాల సందర్శన

దీనికి ముందు కేంద్ర మంత్రి కాగజ్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పేయితో కలిసి మంత్రి పాఠశాలను పరిశీలించి నిర్వహణ తీరు అడిగి తెలుసుకున్నారు. రూ.34 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో భవన నిర్మాణ పనులు ప్రారంభించగా ప్రస్తుతం మొదటి విడతగా రూ.22 కోట్ల మేరకు పనులు పూర్తయ్యినట్లు ప్రిన్సిపల్ సాయిలు మంత్రికి వివరించారు. మొత్తం 480 మంది విద్యార్థులకు గాను మొదటి విడతగా 240 మందితో పాఠశాలను ప్రారంభించామని, అకడమిక్ బ్లాక్‌తో పాటు వసతిగృహం, డైనింగ్ హాలు, కిచెన్ పనులు పూర్తయినట్లు వివరించారు. రెండో విడత రూ. 12 కోట్లతో స్టాఫ్ క్వార్టర్లు, ప్రిన్సిపల్ క్వార్టర్, గెస్ట్‌హౌజ్ పనులు చేపడుతున్నట్లు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కో ఆర్డినేటర్ గంగాధర్‌తో పాటు బీజేపీ శ్రేణులు పాల్గొన్నాయి.

మున్సిపల్ కౌన్సిల్‌లో నాలుగు తీర్మానాలు ఆమోదం

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ అధ్యక్షతన గురువారం కౌన్సిల్ సాధారణ సమావేశములో నాలుగు తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశములో 4 అంశాలతో కూడిన ఎజెండాను మున్సిపల్ కమీషనర్ జీ.వెంకటనారాయణ కౌన్సిల్ సభ్యులందరికి చదివి వినిపించారు. మొదటి అంశం మున్సిపల్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ విధానములో పనిచేస్తున్న కార్మికులకు రూ.లక్షతో రెండు జతల యూనిఫామ్ క్లాత్ కొనుగోలుకు అయిన ఖర్చులకు కేటాయించారు. అదేవిదంగా కొనుగోలు చేసిన క్లాత్ కుట్టించుటకు రూ.80 వేలు కర్చులలను ఆమోదించారు. మూడవ అంశం గవర్నమెంట్ ప్లీడర్ జగన్ మాధవ్ రావు లీగల్ ఫీజ్ రూ.22500 మున్సిపల్ సాధారణ నిధులనుచిడి చెల్లింపు, నల్గవ అంశం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుండి 22 వరకు ప్రభుత్వ ఆదేశాల అమలుకు అయిన ఖర్చు రూ.3,71,104



రెవెన్యూ అధికారి పి.కష్ణ ప్రసాద్ అడ్వాన్స్ ఇచ్చారు. ఈ అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ కె.నాగరాజు, రెవెన్యూ అధికారి పి.కృష్ణ ప్రసాద్, ఏఈ అచ్యుత్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఇ.వసంత్, జూనియర్ అసిస్టెంట్ సీహెచ్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నస్పూర్

నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వ్యవహరిస్తున్న ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు బండి సత్యనారాయణ, ఇదునూరి అభినవ్ డిమాండ్ చేశారు. గురువారం డాన్ పబ్లిక్ స్కూల్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీసం తరగతి గదులు లేకుండా పాఠశాలను నడుపుతున్నారని, పిల్లలకు కనీస అవసరాలు అయినా బెంచీలు, బ్లాక్ బోర్డ్ సౌకర్యం కూడా లేదని, పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేదని అన్నారు. జిల్లా విద్యాధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఇప్పటివరకు స్పందించకపోవడం సరికాదన్నారు. కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా పాఠశాల నడిపిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. నస్పూర్ మండల ట్రస్మా నాయకులు పాఠశాలను పరిశీలించి మౌలిక సదుపాయాలు సమకూర్చుటకు నాలుగు రోజుల సమయాన్ని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి పల్లవేణి రాకేష్, నాయకులు వినయ్ కుమార్, అఖిల్, విష్ణు, రిషికేష్, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

స్థూపం వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

పట్టణంలోని స్థానిక రామాలయం చౌరస్తాలోని అమర వీరుల స్థూపం వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని రామాలయం యూత్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగంగా రామాలయం సెంటర్‌లో 2010 తెలంగాణ అమరవీల స్థూపాన్ని స్వచ్ఛందంగా ఏర్పాటు చేశామని, అప్పటినుండి ఇప్పటి వరకు నిర్మించిన అమరవీరుల స్థూపం అంధకారంలో ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిధులతో విద్యుత్ దీపాలు, గ్రీన్ గ్రాస్, పూలమొక్కలను ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన మున్సిపల్ ఛైర్మన్ జంగం కళ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రామాలయం యూత్ ఆధ్వర్యంలో ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయం యూత్ ప్రధాన కార్యదర్శి దండు సదానందం, యూత్ సభ్యులు కంది మహేందర్ బాబు, పలిగిరి కనకరాజు, దండు శ్రీనివాస్, షారోన్, రాజయ్య పాల్గొన్నారు.

పదోన్నతిపై వెళ్తున్న అధికారికి సన్మానం



నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో బెల్లంపల్లి ఏరియా ఎస్ఓటు జీఎంగా పనిచేసి పదోన్నతిపై బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన కెహెచ్ఎన్ గుప్తని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జీ.మోహన్‌రెడ్డి, హెచ్ఓడీలు, ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, కెకె గ్రూప్ ఏజెంట్ రాందాస్, ఎస్కె గ్రూప్ ఏజెంట్ విజయకుమార్, కాసిపేట గ్రూప్ ఏజెంట్ రాజేందర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏఎస్ఓ రవీందర్, ఆర్కే ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి

- బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరగడే మారుతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఫెర్టిలైజర్ దుకాణ యజమానులు అధిక ధరలకు విత్తనాలు అమ్ముతున్నప్పటికీ పట్టించుకోని వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా రైతు అధ్యక్షుడు వైరగడే మారుతి పటేల్ డిమాండ్ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ మండలంలో గత ఏడు సంవత్సరాలుగా ఓకే అధికారి వ్యవసాయ అధికారిగా పని చేస్తున్నారని ఆయన బదిలీ కాకపోవడంతో వ్యాపారస్తులతో కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. విత్తన దుకాణ యజమానులు ఇష్టరాజ్యంగా అమ్ముతున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. విషయం చెప్పడానికి ప్రయత్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వ్యవసాయ అధికారిపై చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కవాల్కర్ నారాయణ, సదు, గోపాల్ పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో అన్ని మండలాల వారికి అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లోని ఆశ్రమ పాఠశాలలో అన్ని మండలాల విద్యార్థులకు అవకాశం కల్పించాలని కోరుతూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏటీడీఓకు వినతిపత్రం ఇచ్చారు. కాగజ్‌నగర్‌లోని ఆశ్రమ పాఠశాలలో కేవలం ఒక్క కాగజ్‌నగర్ మండల విద్యార్థులకు మాత్రమే అవకాశం ఇస్తున్నారని, కళాశాలలో సీట్లు ఖాళీగా ఉన్నా ఇతర మండలాల విద్యార్థులకు అవకాశం కల్పించకపోవడం సరైంది కాదని పేర్కొన్నారు. అధికారులు స్పందించి అన్ని మండలాల విద్యార్థులకు అవకాశం కల్పించాలని, లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దిగిడె ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సాయికృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సిరికొండ సతీష్, దేవిశ్రీప్రసాద్, నవీన్ పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
4
శుక్రవారం 23 జూన్ 2023

సొనాలలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బోథ్



మండలంలోని సొనాల గ్రామంలోని స్థానిక సర్పంచ్ చట్లపెల్లీ సదానందం చేతుల మీదుగా పలువురు బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందించారు. తడగొండ నర్సయ్య అనారోగ్య బారినపడటంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.25వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగామణి, నాయకులు శంకర్, సొసైటీ డైరెక్టర్ లోలపు పోశెట్టి, ఏఎంసీ డైరెక్టర్ అమృత రావు పాటిల్, వార్డు మెంబర్ పంచాక్షరీ, బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి రామయ్య, సదానందం, గ్రామ అధ్యక్షులు మునేశ్వర్ సోమన్న, సొనాల గ్రామ కార్యదర్శి బోరిగెపు రాజారాం, నాయకులు పాటిల్ భీంరావ్, యేరెకార్ మహేశ్వర్, గడప రాజన్న పాల్గొన్నారు.

డీపీఆర్వో విష్ణువర్ధన్‌కు జ్ఞాపిక అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



దశాబ్ది ఉత్సవ వేడుకల్లో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగింపు వేడుకల్లో పలువురిని శాలువతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఇందులో భాగంగానే ఆదిలాబాద్ పౌరసంబంధాల శాఖ అధికారి (డిపిఆర్వో) విష్ణు వర్ధన్, ఫోటోగ్రాఫర్ శివకుమార్‌కు ఎమ్మెల్యే జోగురామన్న, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ జోగు ప్రేమేందర్, అదనపు ఎస్పీ శ్రీనివాసరావు ఉన్నారు.

ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- ముగిసిన తెలంగాణ దశాబ్ది వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక తెలంగాణ చౌక్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జోగు రామన్న, ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి, అమరవీరుల కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం రెండు నిముషాలు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరులను ఎన్నటికీ మరువలేమని అన్నారు. ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని వారి జ్ఞాపకార్థం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. జూన్ 2 నుండి 22 వరకు 21 రోజుల పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేశారని అన్నారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరుల కుటుంబ సభ్యులను ప్రతి సంవత్సరం సత్కరించి గౌరవించుకుంటున్నామని అన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరుల త్యాగాలు వెలకట్టలేమని, వారి త్యాగఫలంతోనే తెలంగాణ సాధించుకున్నామని అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 21వ రోజు అమరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలలో వారి త్యాగాలను స్మరించుకొని, రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగిందన్నారు. అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఉద్యమ స్ఫూర్తితో అభివృద్ధికి కృషిచేస్తున్నామని తెలిపారు. జిల్లాలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా యంత్రాంగానికి, పోలీస్, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి, ప్రజలు, ప్రజాప్రతినిధులు, కవులు, కళాకారులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అమరవీరుల ప్రాణత్యాగాలు తెలంగాణ ఏర్పాటులో ముఖ్య భూమిక వహించాయని, శ్రీకాంతాచారి, పోలీస్ కిష్టయ్య లాంటి అమరవీరుల త్యాగాలే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మూలమని అన్నారు. జూన్ 2, ఆగస్టు 15, జనవరి 26న అమరవీరులను స్మరించుకుంటున్నామని అన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా పనిచేస్తుందని తెలిపారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులను కలెక్టర్ శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన పాటలు అమరుల త్యాగాలను గుర్తుచేసేలా సాగాయి. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలోని అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్, అధికారులు నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మెన్ జోగు ప్రేమేందర్, మున్సిపల్ కమీషనర్ శైలజ, ఇన్‌చార్జి డీపీఆర్ఓ విష్ణువర్ధన్, కలెక్టరేట్ ఏఓ అరవింద్‌కుమార్, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

రిమ్స్‌లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రిమ్స్‌లో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులకు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ డా. జై సింగ్ రాథోడ్, రిమ్స్ సంచాలకుడు డా.అశోక్, డా. వీ.సురేష్ కుమార్, డా. శిరీష్, డా.తిప్పేస్వామి, గవర్నమెంట్ కాలేజీ అఫ్ నర్సింగ్ కళాశాల సిబ్బంది, రిమ్స్ వైద్య విద్యార్థులు నర్సింగ్ కళాశాల విద్యార్థులు, కళాశాల, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

బోథ్ : యువత ప్రాణ త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు.గురువారం బోథ్ మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం అవరణలో ఏర్పాటు చేసిన అమరుల సంస్మరణ దినోత్సవం సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులకు నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. అనంతరం అమర వీరుల స్థూపం నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం సుదీర్ఘ పోరాటం తర్వాత అనేక యువత ప్రాణ త్యాగాల ఫలితమే నేటి ఈ బంగారు తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, ఏఎంసీ ఛైర్మన్ రుక్మన్‌సింగ్, వైస్ ఛైర్మన్ సంజీవ్‌రెడ్డి, వైస్ ఎంపిపి లింబాజీ, సర్పంచ్ సురేందర్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు తాహెర్, మండల ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, నాయకులు జగన్ రెడ్డి, పోశెట్టి, సోమన్న, రాయలు తదితరులు ఉన్నారు.

అదిలాబాద్‌రూరల్ : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తంతోలి, జందాపూర్, పొచ్చర, చాందా(టి), యాపల్‌గూడ, భీంసరి, పిప్పల్‌ధరి, ఖండాల, ఖానాపూర్, అంకోలి తదితర గ్రామాల్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలో గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముగింపు వేడుకలు చివరి రోజు కావడంతో తెలంగాణ అమరవీరుల స్మారక దినోత్సవం నిర్వహించారు. అమరులైన ఉద్యమకారులను గుర్తుచేస్తూ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవి, ఎంపీఓ రమేష్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు బశరత్‌ఖాన్, సహకార సంఘం మాజీ ఛైర్మన్ డోకె వెంకన్న, వైస్ ఎంపీపీ సెడ్మెక జ్యోతి, ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కోండ్ర నరేందర్‌గౌడ్, ప్రాథమిక సహకార సంఘం మాజీ వైస్ ఛైర్మన్ దందేరా ఇస్తారి, బీఆర్ఎస్ నాయకులు ఇంజిరి రాజారామ్, తెలంగాణ జావిద్, పుల్లూరి సతీష్‌కుమార్, తంగెడుపెల్లి మహేష్, జంగిటి మల్లేష్, రంగు సురేష్‌గౌడ్, పర్శ శంకర్, శెలుముఖ, కావుడె సురేష్, వెంకటేశ్, ఏనుక శ్రీహరి, మంజూర్, ముడిమడుగుల పెంటయ్య పాల్గొన్నారు.

నస్పూర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమములో వైస్ ఛైర్మన్ తోట శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు,ఆర్వో సతీష్ , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాసర : తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివని ఆర్జీయూకేటీ యూనివర్సిటీ డైరెక్టర్ సతీష్‌కుమార్ అన్నారు.గురువారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యూనివర్సిటీలో తెలంగాణ సాధనలో ప్రాణాలు అర్పించిన అమరులకు యూనివర్సిటీ అధ్యాపకులు,సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు.కార్యక్రమంలో యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

ముధోల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ అమరవీరుల పాత్ర మరువ లేనిదీ అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కోసం రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్ బాబు, సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు అధికారులు,నాయకులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.







అక్రమ లేవుట్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ గ్రామంలో అక్రమ లేవుట్‌పై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గురువారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. అక్రమంగా వెంచర్ వేసి సామాన్యులను మోసం చేస్తున్నారని వివరించారు. వినతిపత్రం అందించిన వారిలో గ్రామస్తులు లింగన్న, దేవిదాస్, మల్లయ్య, చిన్నయ్య, దిగంబర్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దశాబ్ది ఉత్సవాలు సరే మరి కార్మికుల సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయని భారతకార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ సింగ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాల ప్రగల్భాలు పలుకుతూ, మరోకపక్క కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులకు వేతనాల సమస్యపై చాలాకాలంగా పోరాడుతున్నారు. సమావేశంలో నాయకులు ఉన్నారు.

న్యూట్రిషియన్ కిట్ల పంపిణీ



నవతెలంగాణ-ఖానాపూర్‌రూరల్

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ చెందిన గర్భిణీ స్త్రీలకు ఈ కిట్ల పంపిణీ చేసినట్లు సూపరింటెండెంట్ వంశీ మాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ నామకరణంతో ఉద్యానవనం



నవతెలంగాణ- బోథ్

మండలంలోని సొనాల గ్రామంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కేసీఆర్ నామకరణంతో ఉద్యానవనం ఏర్పాటుచేశారు. గురువారం ఎంపీపీ తుల శ్రీనివాస్, డీఎంహెచ్ఓ నరేందర్‌రాథోడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. పార్కులో మొక్కలు నాటారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రతిరోజు ఆసుపత్రికి దాదాపు 15 మారుమూల గ్రామాల ప్రజలు ఇక్కడికి వైద్యం నిమిత్తం వస్తుంటారని తెలిపారు. వారి మానసిక ఆరోగ్యం, ఆహ్లాదకరమైన వాతావరణంలో గడుపాలనే మంచి ఆలోచనతో ఈ పార్కును ఏర్పాటు చేశామని వివరించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆలోచనలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వైద్యం మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. డీపీఓ శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడీ కిషన్, పీఏసీఎస్ ఛైర్మెన్ కదం ప్రశాంత్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లాలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను సత్వరమే భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ సిఫార్సు కమిటీ నివేదికలను అమలు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మేస్రం భాస్కర్ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అదనపు కలెక్టర్ నటరాజన్ కి వివిధ సమస్యలపై గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. టిఎస్పిఎస్సి ద్వారా ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బుర్రి కిరణ్, మేస్రం శంకర్, పెందూర్ దిలీప్, యోగరాజ్, మడవి గణేష్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే గిరిజన గ్రామాలాభివృద్ధి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్



సీఎం కేసీఆర్ పాలనలోనే మారుమూల గిరిజన గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకురాలు, తెలంగాణ మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి అన్నారు. గురువారం మండలంలోని అనంతపూర్, శ్యాంరావుగూడ, గ్రామాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మీ, ఆసరా పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్, ఇంటింటికి మిషన్ భగీరథనీళ్లు, ప్రకృతి వనాలు, శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్‌లు, క్రీడా ప్రాంగణాలు, ప్రతీ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్‌లు తదితర అనేక పథకాలు చేపట్టారని అన్నారు. వీటితో పాటు అన్నివర్గాల పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వమని అన్నారు. ఈ పథకాలు తమకు అందుతున్నాయని, హర్షం వ్యక్తం చేశారు. పేదబడుగు బలహీన వర్గాల ప్రజలకు కేసీఆర్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెందూర్ నాగనాథ్, గ్రామ పటేల్ సీడం హీరాలాల్, మాజీ ఎంపీపీ పెందూర్ మానిక్‌రావు, శంబుగూడ సర్పంచ్ కుంరం శంబు, శ్యాంరావుగూడ గ్రామ పటేల్ శ్యాంరావు, గోపాల్, పెందూర్ లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

కళాకారుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తా

- ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ జిల్లా కళాకారుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని, ఎల్లవేళలా అండగా ఉంటానని ధర్మ సమాజ్ పార్టీ ఆదిలాబాద్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అగ్గిమల్ల గణేష్ మహారాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సత్య డాన్స్ అకాడమీలో జిల్లా డాన్స్ మాస్టర్స్ అసోసియేషన్, జిల్లా డాన్స్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం చేశారు. డాన్స్ మాస్టర్‌గా కళాకారుడుగా సామాజిక సేవలు అందించిన అగ్గిమల్ల గణేష్‌కు ధర్మ సమాజ్ పార్టీ టికెట్ రావడం పై హర్షం వ్యక్తం చేస్తూ వారు సన్మానించారు. శాలువా పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందించి ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏళ్లుగా సేవలు చేస్తున్న కళాకారులకు గుర్తింపు, ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సాహం లేదని వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని అన్నారు. కార్యక్రమంలో డాన్స్ స్పోర్ట్స్ జిల్లా అధ్యక్షుడు బీమేష్, డాన్స్ మాస్టర్‌లు సతీష్, అమూల్, చిట్టి మాస్టర్‌లు జిల్లా డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కర్నేవర్ భీమేష్, జిల్లా డాన్స్ అసోసియేషన్ మాస్టర్లు గజానన్ గౌడ్, సత్య మ్యాగీ మాస్టర్, ప్రవీణ్ మాస్టర్, మహేష్, సాగర్, ప్రశాంత్ మాస్టర్ లు, నాయకులు సంతోష్, కీపర్ గంగన్న లు ఉన్నారు.

ప్రజల ఓట్లు దండుకునేందుకే దశాబ్ది దగా ఉత్సవాలు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సాజిద్ ఖాన్
- కలెక్టరేట్ ఎదుట ఆందోళన
- సీఎం కేసీఆర్ ఫ్లెక్సీ దగ్ధం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వం జరిపే ఉత్సవాలు దశాబ్ది ఉత్సవాలు కావని ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే దశాబ్ది దగా ఉత్సవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని అన్నారు. దీనిని నిరసిస్తూ గురువారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. రహదారిపై కేసీఆర్ ఫ్లెక్సీని యూత్ కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట సాగింది. అంతకు ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏం అభివృద్ధి సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ప్రజాధనం లూటీ చేసి, ఎన్నికల ప్రచారం చేసుకుంటోందని అన్నారు. అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. అందువల్లే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది దగా పేరుతో ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమాలకు పిలుపు నిచ్చారని అన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజు రీయంబర్స్‌మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి వంటి ఎన్నో హామీలను విస్మరించిందని మండిపడ్డారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ నటరాజన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖడే సంతోష్, ఓబీసీ జిల్లా ఛైర్మెన్ అంబకంటి అశోక్, జిల్లా ఎస్టీ సెల్ ఛైర్మెన్ సేడ్మకి ఆనంద్ రావ్, జిల్లా యువజన అధ్యక్షుడు సాయి చరణ్ గౌడ్, మావల మండల అధ్యక్షుడు శేఖర్, ఆదిలాబాద్ మండల అధ్యక్షుడు సంజయ్ దుబే, బేల మండల అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాదిక్ భాయ్, ఆదిలాబాద్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఛైర్మెన్ రాహుల్ చంద్రాల, మావల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.